## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

ఇచ్చోడ, మే 2 : రైతులు, పశు పోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ధరంపురి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్, దేవరావ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ పరికరాలు ధ్వంసం

తాంసి, మే 2: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని పొన్నారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల సమయంలో గుర్తు తెలియని ఆకతాయిలు విద్యుత్ పరికరాలు ధ్వంసం చేశారు. విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తున్న పాఠశాలపై ఇలాంటి జరగడం బాధాకరమని ప్రధానోపాధ్యాయులు రాజశంకర్ అన్నారు. విద్యుత్ స్విచ్ బటన్స్ పగలగొట్టడం, ఇతర పరికరాలు నష్టపరిచిన తీరు సరికాదని మండిపడ్డారు. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు.

## పశువుల యజమానిపై కేసు

ఎదులాపురం,మే 2 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ వద్ద జరిగిన బస్సు, లారీ, ఆటో ప్రమాదంలో నిర్లక్ష్యంగా రోడ్డుపై పశువులను వదిలిన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోకస్మన్నూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పశువుల యజమాని ముక్తా(కె) గ్రామానికి చెందిన రావుసట్ షిండేపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 13 మందికి గాయాలు కాగా ఒక మహిళ మృతి చెందిందన్నారు.

## జొన్నల కొనుగోలు బంద్

తాంసి, మే 2: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని సబ్ మార్కెట్ యార్డులో జొన్నల నిల్వలు పేరుకుపోవడంతో ఈ నెల 3, 4వ తేదీ వరకు జొన్న కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు సీఈవో కేదార్ కిరణ్ తెలిపారు. తదుపరి తేదీ ప్రకటించే వరకు రైతులు మార్కెట్‌కు జొన్నలు తీసుకురాకూడదని సూచించారు. ఈ విషయాన్ని భీంపూర్, తాంసి మండలాల రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## అప్‌గ్రేడ్ కోసం చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు

ఎదులాపురం, మే 2 : జాతీయ రహదారిగా లక్షెట్టిపేట జంక్షన్ వద్ద 80 కిలోమీటర్ల విస్తీర్ణం అప్ గ్రేడ్ కోసం ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ చర్యలు తీసుకోవాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఖానాపూర్ నుంచి లక్షెట్టిపేట వరకు విస్తరించి ఉన్న రాష్ట్ర రహదారి 24 ఎక్స్‌ట్రీ, ఖానాపూర్ జంక్షన్ వద్ద ఎన్‌హెచ్-61 నుంచి ఎన్‌హెచ్-63 వరకు లక్షెట్టిపేట జంక్షన్ సమీపంలో ఎన్‌హెచ్-61 వరకు అనుసంధానించే జాతీయ రహదారి అప్‌గ్రేడ్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కడెం, జన్నారం, దండేపల్లి మండలాలకు అనేక దశాబ్దాలుగా పెద్ద నగరాలకు సరైన రోడ్డు కనెక్టివిటీ లేకుండా నిర్లక్ష్యం చేయబడ్డాయ అన్నారు. సమావేశంలో జన్నారం మండలం అభివృద్ధి కమిటీ కన్వీనర్ కొండయ్య, కో కన్వీనర్ చంద్రయ్య, సభ్యులు సత్యం, అశోక్, షబీర్‌పాషా, అక్బర్‌పాషా, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## దరఖాస్తులు కార్యాలయంలో అందజేయాలి

ముథోల్, మే 2 : రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకొని సంబంధిత జిరాక్స్ పత్రాలను ఇవ్వని వారు కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ విషయాన్ని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఇచ్చోడ(సిరికొండ), మే 2: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని వాయిపేట్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టుకున్నామని ఇచ్చోడ ఎఫ్ఆర్వో నాగస్వామి తెలిపారు. వాయిపేట్ సెక్షన్ సిబ్బందితో కలిసి ఇసుక అక్రమంగా తరలిస్తున్న సిరికొండకు చెందిన రెండు ట్రాక్టర్లు, చెమ్మన్‌గుడి గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేశామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో బీట్ ఆఫీసర్ సజన్ లాల్, క్యాంపు సిబ్బంది ఉన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया
భారత సరకార కా ఉపక్రమ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
భైంసా శాఖ (00671)
మెయిన్ రోడ్, జిన్నింగ్ ఫ్యాక్టరీ, భైంసా, మెయిన్ రోడ్, భైంసా, నిర్మల్ జిల్లా-504103

REF NO: 78390/CRLD/132 /2024-25 తేదీ: 24/02/2025

**SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువ వారికి: రుణగ్రహీత: 1) శ్రీ కదం మంగేష్ తండ్రి కదం లక్ష్మణ్ రావు,** ఇం.నెం. 2-03/1, ఛోండి గ్రామం, కబీర్ మండలం, నిర్మల్ జిల్లా-504103. **సహ-దరఖాస్తుదారు: శ్రీ కదం లక్ష్మణ్ రావు తండ్రి కదం పొటాజీ,** ఇం.నెం. 2-03/1, ఛోండి గ్రామం, కబీర్ మండలం, నిర్మల్ జిల్లా-504103. **కో-ఆబ్లిగెంట్: 1) శ్రీ కదం గణేశ్ రావు తండ్రి కదం కదం లక్ష్మణ్ రావు,** ఇం.నెం. 2-03/1, ఛోండి గ్రామం, కబీర్ మండలం, నిర్మల్ జిల్లా-504103.

**సర్/మేడమ్,**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

ఇందులో చిరునామాదారు నెం. 1 మరియు 2 అయిన మీరు మా **భైంసా** (00671)**శాఖ** నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా **29-11-2023** నాటికి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 31-01-2025 నాటికి **రూ. 21,31,591.90/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల తొంబై ఒక్క రూపాయల తొంబై పైసలు మాత్రమే).**

పైన తెలిపిన ఖాతాలో నెం.1 మరియు 2 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

| ఖాతా నెం. & వసతి (HL001) | NPA తేదీ నాటికి అనగా 29-11-2023 నాటికి బకాయి మొత్తం (రూ. లలో) | వర్తించని వడ్డీ 31-01-2025 వరకు (రూ. లలో) | అపరాధ వడ్డీ (సింపుల్) (రూ. లలో) | బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ఛార్జీలు (రూ. లలో) | NPA తేదీ అనగా 29-11-2023 నుండి అందిన క్రెడిట్స్ | 31.01.2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|---|---|---|
| 006730100029516 | 18,33,733.80 | 2,97,858.10 | 0.00 | 0.00 | 0.00 | 21,31,591.90 |

**మొత్తం బకాయిలు: రూ. 21,31,591.90/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల తొంబై ఒక్క రూపాయల తొంబై పైసలు మాత్రమే).**

**శ్రీ కదం మంగేష్ తండ్రి కదం లక్ష్మణ్ రావు** నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు 12.12.2017న బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

**తనఖాపెట్టబడిన స్థిరాస్తి దిగువ వివరించబడినది:**

డాక్యుమెంట్ నెం.1266/2016 ప్రకారం, 266.66 చ.గజాలలో 5 చ.గజాలు అవిభాజ్య భూమి వాటా మరియు మొత్తం విస్తీర్ణం 148.31 చ.అ., గాంధీ గంజ్, భైంసా, నిర్మల్ వద్ద గల మున్సిపల్ ఇం.నెం.4-3-84/2 మరియు 4-3-84/3 కలిగిన గ్రౌండ్ ఫ్లోర్‌లో శ్రీ అష్ట వినాయక కాంప్లెక్స్ షాప్ నెం.1 వద్ద కదం మంగేష్‌కు చెందిన, భూమి మరియు భవనం కమర్షియల్ షాప్ కలిగిన ఆస్తి యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** రోడ్, **పడమర:** షాప్ నెం.జి-2, **ఉత్తరం:** ఇతరుల షాప్, **దక్షిణం:** 9'0'' వెడల్పు కామన్ ప్యాసేజ్. **ఇం.నెం.4-3-84/2 మరియు 4-3-84/3లో మొత్తం విస్తీర్ణం 266.66 చ.గజాలు సరిహద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** గాంధీగంజ్ ఏరియా, **ఉత్తరం:** ప్రతాప్ రెడ్డి మల్గి, **దక్షిణం:** అబ్దుల్ హై మల్గి.

పై ఆస్తి **శ్రీ కదం మంగేష్ తండ్రి కదం లక్ష్మణ్ రావు** కు చెందినది, మరియు ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా 31-01-2025 నాటికి **రూ. 21,31,591.90/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల తొంబై ఒక్క రూపాయల తొంబై పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము. చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

ప్రచురణ తేదీ: 03-05-2025, ప్రదేశం: భైంసా

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.


# ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దు

- 25 మంది డాక్టర్లతో మెగా వైద్య శిబిరం
- 400 సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఎదులాపురం, మే 2 : పోలీసు సిబ్బంది 24 గంటలు విధులను నిర్వర్తిస్తూ ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తారని ఆరోగ్యం పట్ల ఎటువంటి అశ్రద్ధ వహించకుండా ఉండాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని పోలీస్ హెడ్‌కార్వర్టర్‌లో నిర్వహించిన ఉచిత మెడికల్ వైద్యశిబిరాన్ని ఎస్పీ, వైద్య బృందం కలిసి ప్రారంభించారు. ఎస్పీ సైతం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సిబ్బందితో అన్ని రకాల పరీక్షలు సిబ్బందికి చేయాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. 400 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మురళి, నవీన్ కుమార్, కార్తీక్, సిబ్బంది పాల్గొన్నారు.




ఎదులాపురం: మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

## మహిళల భద్రత కోసం షీటీం సేవలు అభినందనీయం

ఎదులాపురం,మే 2 : మహిళల భద్రత, రక్షణ కోసం జిల్లాలో షీటీం బృందాలు ఆదిలాబాద్ జిల్లాలో నిరంతరం చురుకుగా సేవలందిస్తున్నాయని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలపై వేధింపుల నివారణకు షీటీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. గత నెలలో షీటీం బృందాలు 110 గ్రామాలు సందర్శించి అవగాహన కల్పించగా, జిల్లాలో గుర్తించిన 42 హాట్స్పాట్లను తనిఖీ చేశాయి. ఈ మేరకు నాలుగు ఎఫ్ఐఆర్ కేసులు, పది ఈ పెట్టీ కేసులు నమోదయ్యాయని ఎస్పీ వెల్లడించారు. పలు కుటుంబ కలహాల పరిష్కారానికి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. హైదరాబాద్, వివిధ ప్రదేశాల్లో మహిళలను వేధిస్తున్న నిందితులను గుర్తించి ఆదిలాబాద్‌కు రప్పించి కేసులను నమోదు చేశామని వివరించారు. షీటీం బృందాలు విద్యార్థులు, ఉద్యోగినుల మధ్య చైతన్యం కోసం 21 అవగాహన సమావేశాలు నిర్వహించాయని, ఈ కార్యక్రమాల్లో బాల్య వివాహాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న వేధింపులపై ప్రత్యేక దృష్టి సారించాయని ఎస్పీ పేర్కొన్నారు. ఆపత్కాలల్లో ఆదిలాబాద్ షీటీం బృందాలను సంప్రదించాలంటే 8712 659953 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ప్రజలు షీటీం సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## అడ్వాన్స్ సప్లిమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శిస్తున్న తెలంగాణ ఇంటర్ బోర్డ్ స్టేట్ అబ్జర్వర్ వెంకటేశ్వర్

ఇంద్రవెల్లి, మే 2: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లింగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ ఇంటర్ బోర్డ్ స్టేట్ అబ్జర్వర్ వెంకటేశ్వర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల వివరాలు పరిశీలించారు. కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి మేలో జరగనున్న అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణత సాధించేలా అధ్యాపకులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల మొత్తంలో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం గ్రామాల్లో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మారుతి, అధ్యాపకులు మధుకర్, ప్రమీల, దళిత్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద 1992 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

సారంగాపూర్, మే 2 : సారంగాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 పదో తరగతి విద్యార్థులు శుక్రవారం శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అమ్మవారికి పూర్వ విద్యార్థులు మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారంతా 33 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై ఆత్మీయత చాటారు. విద్యాబోధన చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## మొక్కలు నామమాత్రంగా పెంచితే చర్యలు

ఖానాపూర్ రూరల్, మే 2: వనమహోత్సవం కోసం నర్సరీల్లో మొక్కలు నామమాత్రంగా పెంచితే చర్యలు తీసుకుంటామని డీఎల్‌పీవో అజీజ్ హెచ్చరించారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. ఖాళీగా ఉన్న రెండు బెడ్‌లలో మొక్కలు పెంచాలన్నారు. మండల వ్యాప్తంగా నర్సరీలు శ్రద్ధగా పెంచాలని కార్యదర్శులకు సూచించారు. జూన్ చివరి వారం వరకు మొక్కలు నాటేందుకు సన్నద్ధం చేయలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్డును సందర్శించారు. ఆయన వెంట ఎంపీవో రత్నకర్ రావు, కార్యదర్శి కల్పన ఉన్నారు.

# నీటి సంరక్షణను మెరుగుపర్చడానికి దోహదం



మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మే 2 : జల సాధనలను పునరుద్ధరించడానికి, నీటి సంరక్షణను మెరుగుపర్చడానికి దోహదపడతాయని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో అభిప్రాయాలు, సూచనలపై ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా ట్రైనీ కలెక్టర్ సలోని, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ యొక్క సరోవర్ సమృద్ధి పైలట్ పథకం కింద ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ పరిధిలో 14 చెరువులలో మట్టి పూడికతీత కోసం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏటీఈ ఫౌండేషన్‌కు చెందిన అమిత్ చంద్రా, కనికా, నీతి ఆయోగ్ పీఎంయూ యూనిట్‌కు చెందిన తేజస్విని కలిసి నార్నూర్‌లోని చెరువులను సందర్శించారని తెలిపారు. వారు స్థానిక రైతులతో మాట్లాడి మట్టి కోసం పనులను సమీక్షించి ఈ చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా ప్రమోద్ రెడ్డి కొనసాగుతారు




మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్ ఠాక్రే

బేల, మే 2: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా కళ్లెం ప్రమోద్ రెడ్డి కొనసాగుతారని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంభీర్ ఠాక్రే అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బేలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం పార్టీ అధ్యక్ష పదవీకి కళ్లెం ప్రమోద్ రెడ్డి తన వ్యక్తి గత కారణాల వల్ల రాజీనామా చేశారు. కానీ పార్టీ అధిష్టానం మేరకు మళ్లీ కళ్లెం ప్రమోద్ రెడ్డినే కొనసాగించాలని మేమందరు కోరడం జరిగిందని ఇందులో ఎలాంటి వర్గ విబేధాలు లేవని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అదేవిధంగా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాలు ఉన్నందున ఇప్పుడు ఇలాంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని పార్టీ అధిష్టానం కోరిక మేరకు రాజీనామాను తీరస్కరించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల అనంతరం పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులందరూ చర్చించిన తర్వాత బేల మండల అధ్యక్ష పదవిపై నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకు మండలాధ్యక్షుడిగా ప్రమోద్ రెడ్డి కొనసాగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాస్క తేజ్‌రావ్, జితేందర్, బాల్ చందర్, సతీశ్ , విపిన్, విశాల్, సతీశ్ పవార్ పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

తానూర్, మే 2 : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన బన్సోడే రవికిరణ్ (34) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ట్రైనీ ఎస్ఐ నవనిత్ తెలిపారు. ట్రైనీ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రవికిరణ్‌కు ముథోల్ మండలం సరస్వతినగర్‌కు చెందిన జ్యోతితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లై ఆరేళ్లు గడిచిన సంతానం కలగక పోవడంతో భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో గత ఏడాది జ్యోతి పుట్టింటికి వెళ్లి పోయింది. ఏడాది నుంచి ఒంటరి జీవితం గడపలేక జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకున్నాడు. శుక్రవారం ఉదయం తండ్రి సుభాష్ గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ట్రైనీ ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ ఎస్ఐ తెలిపారు.

# కళాకారులకు ప్రాంతీయంగా ప్రాధాన్యత ఇవ్వాలి



మాట్లాడుతున్న కళాకారులు

ఖానాపూర్ రూరల్, మే 2: నిర్మల్ జిల్లా ఖానాపూర్‌తో పాటు మండలంలో ఉన్న స్థానిక కళాకారులకు ప్రభుత్వ సహాయంతో వచ్చే పెయింటింగ్ నులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖానాపూర్, పెంబి, కడెం మండలాల కళాకారుల సంఘం అధ్యక్షుడు గుగ్గిల రాజేందర్ అన్నారు. మండల స్థాయిలో ఉండే అసలైన కళాకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు, సరైన గౌరవం, ఆర్థిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో అమరేందర్ గౌడ్, సాయరాజ్, సట్ల రాజేందర్, కైరం సురేశ్ గౌడ్, గడ్డ సుధాకర్ గౌడ్, దేవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్టీఐ ముసుగులో డబ్బులు వసూలు

- ఐయూఎంఎల్ పార్టీ ఫండింగ్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్
- ముగ్గురు అరెస్టు రిమాండ్

ఎదులాపురం, మే 2: రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) ముసుగులో డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని విద్యానగర్‌లోని చాణిక్య స్కూల్‌కు సంబంధించిన అనుమతి పత్రాలు అన్ని ఇవ్వాలంటూ భుక్తాపూర్‌కు చెందిన ఇర్షాద్, సమద్, తాటిగూడ చెందిన యూసుఫ్ కలిసి గత నెల 29న ఆర్టీఐ వేశారు. పాఠశాల యజమాని (తెలంగాణ మైనార్టీ గురుకుల అసోసియేషన్ ప్రెసిడెంట్) ఎండీ ఆమీర్ ఉద్దీన్ పాఠశాలకు సంబంధించిన అన్ని పత్రాలు తీసుకొని ఆర్టీఐ పేపర్‌లో యూసుఫ్ సెల్‌కు ఫోన్ చేశాడు. పత్రాలు అన్ని తీసుకోవాలని అనగా.. డబ్బుల కోసమే ఆర్టీఐ వేశామని ఐయూఎంఎల్(ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్) పార్టీ ఫండింగ్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు అమీర్ ఉద్దీన్ శుక్రవారం టూ టౌన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎవరన్నా ఆర్టీఐ ముసుకులో డబ్బులు వసూలు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు అడిగినా 100కు భయపడకుండా ఫోన్ చేయాలని, లేదా నేరుగా తనకి తెలియజేయాలని సీఐ సూచించారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరండి

కుభీర్, మే 2: నిర్మల్ జిల్లా కుభీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ కళాశాలలో చేరాలని కోరుతూ ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని చొండి, సాంగ్వి, గోడ్సర గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారికి వారి తల్లిదండ్రులకు తమ కళాశాలలో ఉన్న వసతులు, నాణ్యమైన విద్య బోధన, ఉచిత అడ్మిషన్, పాఠ్య పుస్తకాల అందజేత, ఎన్‌సీసీ, విశాలమైన ఆట స్థలం ఉందని ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కళాశాలలో చదివించాలని కోరారు. అధ్యాపకులు కండ్రాతి సంపత్, నర్సయ్య, శేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన ఒప్పందం



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

బాసర, మే 2 : నిర్మల్ బాసర ఆర్జీయూకేటీ, వీహబ్ తెలంగాణ ప్రభుత్వం మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం గురించి చర్చించినట్లు వీసీ గోవర్ధన్ తెలిపారు. విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి రంగాలలో గ్రామీణ, పట్టణ మహిళలకు స్వయం ఉపాధి కోసం పరస్పర సహకారాన్ని బలపరిచేందుకు చర్చిండం జరిగిందని, ఈ ఒప్పందం ద్వారా విద్యా మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందని వీసీ చెప్పారు. ఈ అవగాహన ఒప్పందం ఈ నెల 15వ తేదిన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్యాకల్టీ ఇన్‌చార్జి డాక్టర్ దిలాబార్, అసోసియేట్ డీన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఉట్నూర్, ఏప్రిల్ 2: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో 39 మంది లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖానాపూర్, మే 2 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ శివారులోని రెంకొని వాగు బ్రిడ్జి వద్ద విద్యుత్ తీగల మరమ్మతుల నేపథ్యంలో ఖానాపూర్, పెంబి మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాంసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఫీడర్ షిఫ్టింగ్, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆయా మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు సహకరించాలని కోరారు.

## బాలికల భవిష్యత్‌కు బలమైన బాట బాలశక్తి

నిర్మల్ చైన్‌గేట్, మే 2 : బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజనల్ డైరెక్టర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణి ఆహ్వానం మేరకు శుక్రవారం కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతి గృహ పాఠశాలలో అమలు చేస్తున్న బాలశక్తి కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ డైరెక్టర్ రమేశ్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనర్సమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెప్మా పీడీ సుభాష్

నిర్మల్ చైన్‌గేట్, మే 2 : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ సుభాష్ అన్నారు. నిర్మల్‌లోని మంజులాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాయన్న, మెప్మా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఉద్యోగులు

నిర్మల్ చైన్‌గేట్, మే 2 : నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలో ఒప్పంద ప్రాతిపదికన వివిధ రకాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా శుక్రవారం 31 మంది ఉద్యోగులు విధుల్లో చేరారు. 33 మందికి గాను 31 మంది వివిధ పోస్టుల్లో ఉద్యోగులు చేరారు. అధికారులు వారి ధృవీకరణ పత్రాలు పరిశీలించారు. వైద్య కళాశాల దవాఖానలో మొత్తం వివిధ రకాల 52 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి మొదటి విడతలో 33 మందిని ఎంపిక చేశారు. ఇందులో 31 మంది విదుల్లో చేరారు. కాగా ఇటీవల పలువురు ఉద్యోగులు గత కొన్నేళ్లుగా టీవీవీపి లో పనిచేస్తున్నామని వైద్య కళాశాల మంజూరు కావడంతో డీఎంఈ పరిధిలోకి వెళ్లిందని తమ ఉద్యోగాలు కోల్పోనున్నాయని, ఉద్యోగ భద్రత కల్పించి తమకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## సమ్మర్ క్యాంపు ప్రారంభం

సారంగాపూర్, మే 2: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బీ) గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఆటల పోటీలను ఎంఈవో మధుసూదన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ అన్నపూర్ణ, హెల్త్‌అసిస్టెంట్ స్వరూపరాణి, ట్యూటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేసుకోవాలి

సోన్, మే 2: రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని డీఏవో అంజిప్రసాద్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా సోన్ మండలం మాదాపూర్ గ్రామంలోని విశ్వ అగ్రోటెక్ సౌజన్యంతో పసుపు, మొక్క, జొన్న పంటలో సేంద్రియ ఎరువుల వినియోగం, రైతులు సుస్థిర వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఏఓ మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు విధిగా చేసుకోవాలని సిఫార్సు చేసిన రసాయన ఎరువులు మాత్రమే వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ వినోద్‌కుమార్, ఏఈవో అశోక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సోన్, మే 2: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డితో కలిసి మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బర్మ గంగాదాస్, మాజీ ఎంపీపీ మురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గంగన్న, డైరెక్టర్ సాద విజయ్, కర్రొల్ల భూమన్న, చిన్నయ్య, ఏఈవో అంబాజీ, రైతులు పాల్గొన్నారు.

## 5 లోపు దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ అర్బన్, మే 2 : నిర్మల్ జిల్లాలోని మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలుర డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బట్టు విజయ్ కుమార్ తెలిపారు. డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ విభాగాల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు 5వ తేదీ వరకు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పూర్తి వివరాలకు 7680940541 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్టు అమలు

నిర్మల్ అర్బన్, మే 2 :నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ జానకీషర్మిల తెలిపారు. ఈ యాక్ట్ అమలులో ఉన్నందున డివిజనల్ పోలీసు అధికారి అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదని నిషేధిత ఆయుదాలు కలిగి ఉండవద్దని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి

భైంసా, మే 2 : నిర్మల్ జిల్లా భైంసాలో వీరశైవ లింగాయత్ ముథోల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, దత్తు పటేల్, కామన్న, మారుతి పటేల్, నాగభూషణ్, పాండురంగ, నారాయణ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టెట్ కోచింగ్

భైంసా, మే 2 : నిర్మల్ జిల్లా భైంసాలోని దరాబ్జీ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టెట్ కోచింగ్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ ఛైర్మన్ మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గ విద్యార్థులు టెట్ కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆరోగ్య నియమాలు పాటించాలి

ఉట్నూర్ రూరల్, మే 2 : గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య నియమాలు పాటించాలని దంతన్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. టీబీ, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.